# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 119 | వరంగల్ | ఆదివారం, 18 జనవరి 2026 | పేజీలు : 02




పారదర్శకంగా వార్డుల

## రిజర్వేషన్లు

**పాలకుర్తి వాణి, జనగామ కలెక్టరేట్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు. జనగాం మున్సిపాలిటీ లోని 30 వార్డు లు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డుల రిజర్వేషన్ ఖరారు లో భాగంగా మున్సిపాలిటీలకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీల డెడికేషన్ కమిషన్ ప్రకారం, sc, st లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టణం నుంచి ప్రజల మధ్యకు..
# క్యాబినెట్ సమావేశం

### నేడు మేడారంలో క్యాబినెట్ సమావేశం.. సీఎంతో పాటు మంత్రులు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర పాలన చరిత్రలో శ్రీకారం చుట్ట బోతున్నారు. దశాబ్దాల నుంచి పట్టణంలో, సచివాలయ గదులకే పరిమితమైన తెలంగాణ కేబినెట్ సమావేశం మొదటిసారిగా ప్రజల మధ్యకు.. అది కూడా అటవీ ప్రాంతమైన మేడారం పల్లెల్లో జరుగనుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి వర్గం ఈనెల 18న మేడారంలో సమావేశానికి శ్రీకారం చుట్టారు. దీంతో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఆలోచనకు కాంగ్రెస్ ప్రభుత్వం పురుడు పోసినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. ఆదివాసీల ఆరాధ్య దేవతలైన సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా, సామాజికంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. గత పాల నుంచి హైదరాబాద్ వెలుపల తొలి కేబినెట్ భేటీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరం వెలుపల మంత్రివర్గ సమావేశం జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు అటవీ ప్రాంతంలో కేబినెట్ భేటీ నిర్వహించడం కూడా ఒక అరుదైన పరిణామంగా చెప్పుకోవచ్చు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందింది. కోట్లాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతర తెలంగాణ గిరిజన సంస్కృతికి ప్రతీక. అలాంటి పవిత్ర ప్రదేశంలో కేబినెట్ సమావేశం నిర్వహించాలన్న ఆలోచన ద్వారా గిరిజనులకు తమ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందో చాటిచెప్పాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ వ్యూహంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా, గిరిజన వర్గాలకు ఒక స్పష్టమైన రాజకీయ సందేశంగా కూడా భావిస్తున్నారు.







## మున్సిపాలిటీలకు రిజర్వేషన్ ఖరారు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ ఉమ్మడి జిల్లాలో 13 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మహబూబాబాద్ఎస్టీ మహిళ . గ్రేటర్ వరంగల్జనరల్, కేసముద్రంఎస్సీ మహిళ మరిపెడజనరల్ మహిళా, తొర్రూర్ జనరల్, డొర్నకల్ ఎస్సీ జనరల్, పరకాలజనరల్, వర్ధన్నపేట జనరల్, భూపాలపల్లిబీసీ జనరల్, ములుగు బీసీ మహిళ, నర్సంపేట బీసీ మహిళా, జనగామ బీసీ జనరల్, స్టేషన్ ఘన్పూర్ ఎస్సీ జనరల్ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు చేశారు.




# నిరంతర విద్యుత్ సరఫరాధించాలి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం,తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మున్సిపల్,విద్యుత్ శాఖ అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ సరఫరాలో లోపాలు, తరచుగా జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమగ్రంగా చర్చించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని,ముఖ్యంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని,మురుగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని,అలాగే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన పనులు, ప్రగతి వివరాలను ఎమ్మెల్యేకి వివరించగా, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త గాదెపాక శ్రీనివాస్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాని కి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఎడవెల్లి పెద్దాపురం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కున్న ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్,పార్టీ మండల గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ,వార్డు సభ్యులు వీరమనేని హన్మంతరావు, కత్తి దస్తగిరి,కమ్మగాని సుధాకర్ గౌడ్ ,నాయకులు అంగిడి ఎల్లయ్య,ఎడవెల్లి రమేష్ రాజా, మహిళ నాయకురాలు మీనా తదితరులు ఉన్నారు.



## తాటికల్లు సూపర్.. ఆరోగ్య ఔషదం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** మండలంలోని నర్సింగాపురంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. BRS సీనియర్ కార్యకర్త చిత్తలూరు వెంకటయ్య తాటికల్లు తాగాలని సూచించడంతో కార్యకర్త కోరిక మేరకు మాజీ మంత్రి తాటికల్లు తాగారు. తాటికల్లులో ఔషధంగా గుణాలు ఉన్నాయని, శాస్త్రవేత్తల పరిశోధనల్లో తేలిందన్నారు.

## జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపికయ్యారు. గర్వకారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. కేజీబీవీ జనగామకు చెందిన జి. అక్షిత ఇన్స్పైర్ విభాగంలో Adjustable Bike Side Stand కాన్సెప్ట్‌తో జాతీయ స్థాయికి ఎంపిక కాగా.. జాతీయ బాలల సైన్స్ ఫెయిర్ విభాగంలో శ్రీనివాస చారి TLM, కె. మయూరి Man Made Ozone Layer ప్రాజెక్టులతో అరబిందో హై స్కూల్ తరపున సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లోనూ ప్రతిభను చాటాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.






## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ పాలకుర్తి లో పోలీస్ వారి ఆధ్వర్యం లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై వ్యాసరచన , డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేత లకు బహుమతు లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై దూలం పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్షేమంగా ఇంటి నుంచి బయలుదేరి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ స్కూల్ కి రావాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు హెల్మెట్ ధరిస్తూ త్రిబుల్ రైడింగ్ చేయకుండా, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరే విధంగా అవగాహన కలిగించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 3/11కేవి విద్యుత్ ఉప కేంద్రాలకు స్మార్ట్ ఫోన్లు

### ఎన్పిడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని శనివారం పాలకుర్తి టౌన్ 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రంతో పాటు,స్టేషన్ ఘనపూర్,తాటికొండ,మీదికొండ సబ్ స్టేషన్ల ఆపరేటర్లకు జనగామ (ఎన్పిడిసీఎల్) ఆపరేషన్ (ఎస్ఈ) చెరుకు సంపత్ రెడ్డి స్మార్ట్ ఫోన్లో అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలోని సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు వీలుగా,సౌంస్థలో వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొనుటకు ఎన్పిడిసీఎల్ (సీఎండి) కర్ణాటి వరుణ్ రెడ్డి పంపించిన స్మార్ట్ ఫోన్లను జిల్లా పరిధిలోని సబ్ స్టేషన్ ఆపరేటర్లకు పంపినీ చేస్తున్న మనన్నారు. మానవ తప్పిదాల వల్ల జరిగే విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నూతన యాప్ ద్వారా లైన్ క్లియర్లు తీసుకొనే సౌకర్యం అమలులోకి వచ్చిందన్నారు,సిబ్బంది భద్రతా



నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు,ఈకార్యక్రమంలో డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి.సారయ్య,పాలకుర్తి ఏఈ ఆవిరినేని రణధీర్ రావ్,ఘనపూర్ ఏఈ పగిడిముంతల శంకర్,ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, లైన్మెన్లు రంజిత్,బైరోజు రమేష్,దేవి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త అల్లుడికి 50రకాల పిండివంటలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఆంధ్రలోనే కాదు తెలంగాణలోనూ సంక్రాంతి పండుగకు వచ్చిన నూతన అల్లుడుకి సరైన జోష్ నింపుతున్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో చెందిన తమ్మి కుటుంబీకులు. తమ్మి మాదవి శ్రీనివాస్ అల్లుడిని తమ్మి స్రవంతి రాంబాబు సంక్రాంతి సందర్భంగా ఇంటికి పిలిచి 50 రకాల పిండివంటలతో అల్లుడికి మర్యాద చేయడంతో అల్లుడు నగేష్ సంతోషంలో మునిగి పోయాడు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341